

కేపీహెచ్‌బీ కాలనీలో మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేసిన సినీనటుడు రాజేంద్రప్రసాద్ మాజీ కార్పొరేటర్ నందమూరి వెంకట సామ్రాజ్యం, అట్లూరు దీపక్

జీడిమెట్ల : పీఓడబ్ల్యూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు స్నేహలత, రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్యాంపస్‌లో..

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అరుంధతి వైద్యశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మర్రి లక్ష్మణ్ రెడ్డి

ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాలలో వేడుకల్లో పాల్గొన్న మహిళా అధ్యాపకులు

మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

మల్లారెడ్డి నారాయణ వైద్యశాలలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న డాక్టర్ ప్రీతిరెడ్డి

చందానగర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వినయ్‌పవర్


నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీ నగర్‌లోని వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, సినీనటి శివపార్వతి

జగద్గిరిగుట్ట : మగ్దూం నగర్‌లోని మహిళలను సన్మానించిన వైద్యురాలు సుధారాణి

వినాయక్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 8 : బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు .. ప్రజలకు వివరిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ఏవిధంగా మోసం జరుగుతుందో వివరించాలని సూచించారు. పార్కులు, శ్మశాన వాటికలు, రోడ్లు అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ సర్కార్ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత నాయకులు తీసుకోవాలని కోరారు.

## అంబీర్ చెరువును పరిరక్షించాలి

అధికారులతో సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ : అంబీర్ చెరువులో మురుగు నీరు కలువకుండా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అధికారులను ఆదేశించారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులపై కాలనీ వాసులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ డీఈ నరేంద్ర, మున్సిపల్ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీ నారాయణ, నాయకులు శ్రీకర్ గుప్తా, జశ్వంత్, సాంబశివారెడ్డి, శిల్ప, సాయి, ప్రదీప్, గురుమూర్తి, ఎన్ఆర్ఐ కాలనీ వాసులు సాయిరాజ్, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్ర రావు పాల్గొన్నారు.

## అన్నమయ్యపురంలో..సంగీత విభావరి

మాదాపూర్ : అన్నమయ్యపురంలో పద్మశ్రీ, డా.శోభ రాజు ఆధ్వర్యంలో శనివారం శ్రీస్వరసిద్ధి వేంకటేశ్వరస్వామి వారికి ఏర్పాటు చేసిన అన్నమయ్య స్వరార్చనలో భాగంగా శ్రీరాఘవ కూచిపూడి నృత్య, సంగీత కళా నిలయం సంస్థ కే సాయిశరణ్య శిష్య బృందం కే సాయిశ్రావ్య, కే జ్యోషిత, టి. భువశ్రీ, సి.మున్వి, ఎం. ధృతి, భువన అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించారు. కళాకారులకు అన్నమాచార్య భావనా వాహిని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా.నందకుమార్ జ్ఞాపికను అందించారు.

## 'రేవంత్ చెలగాటమాడుతున్నారు'


జగద్గిరిగుట్ట ఆలయాల నిర్వహణపైమాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

జగద్గిరిగుట్ట :ప్రజల విశ్వాసాలు, ఆస్తులపై హైడ్రా కత్తి వేలాడదీసి సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. జగద్గిరిగుట్ట కొండపై ఆలయాలకు ఇటీవల హైడ్రా నోటీసులు ఇచ్చింది. శనివారం జగద్గిరిగుట్టలోని ఆలయాల నిర్వాహకులతో ఎంపీ ఈటల సమావేశం అయ్యారు. నల్ల చెరువులో కూల్చివేతల సందర్భంగా హైడ్రా పేరుతో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తు చేశారు. అది హైడ్రా, సర్కారు చేసిన హత్య అని అన్నారు.

మూసీ ప్రక్షాళన పేరుతో పేదల పొట్ట కొట్టి కార్పొరేట్ తరహా నిర్మాణాలు చేపట్టే ఉద్దేశం మంచిది కాదన్నారు. నీటిని శుద్ధి చేయడం కోసం ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయాలన్నారు. జీడిమెట్ల రసాయన వ్యక్తాలపై చర్య లేవని ప్రశ్నించారు.

## ముగిసిన అంతర్జాతీయ స్థాయి సదస్సు


సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మర్రి లక్ష్మణ్ రెడ్డి తదితరులు

దుండిగల్ : మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎం ఎం ఎల్ ఆర్ ఐ టీ ఎం)కళాశాల కు చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అప్లికేషన్ ఆఫ్ ఏఐ ఇన్ స్మార్ట్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్ – 2025 పేరిట రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. 270 పరిశోధనా పత్రాలు సమర్పించగా, 130 పత్రాలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్, డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. మురళి ప్రసాద్ సదస్సులో పాల్గొనగా ముఖ్య అతిథిగా డీఆర్డీవో ప్రతినిధి డాక్టర్ ఎన్. కిశోర్ నాథ్ గౌరవ అతిథిగా డాక్టర్ ఎర్డెమ్ కుచె (టర్కీ) పాల్గొని ఏఐ, స్మార్ట్ మానుఫ్యాక్చరింగ్, సస్టైనబుల్ టెక్నాలజీస్‌పై మాట్లాడారు. నెక్సా డిజిటల్ ఇంజినీరింగ్ పరిశ్రమ డైరెక్టర్ సంతోష్ పరిశ్రమ – అకాడమిక్ భాగస్వామ్యంపై మాట్లాడారు. ఉత్తమ పరిశోధన పత్రాలకు బహుమతులు అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. నియోజకవర ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం శంభీపూర్ కృష్ణ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించాలని కృష్ణ ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

కూకట్‌పల్లిలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ దంపతులు, బీఆర్ఎస్ మహిళా నాయకులు

గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో తెలంగాణ తల్లి వేషధారణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

ఫతేనగర్ డివిజన్ శోభనకాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

మాదాపూర్ : మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానిస్తున్న సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు

డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ...

ఆశవర్కర్లు, ఆయాలతో కలిసి వేడుకలలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

జీడిమెట్ల : పోలీస్‌స్టేషన్‌క్ష కేక్ కట్‌చేస్తున్న సిబ్బంది



బాలానగర్ హెచ్ఏఎల్‌లో వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు


మూసాపేట వార్డ్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మహిళలకు కలిసి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్ రావు

హర్షటయోటా ఆధ్వర్యంలో

## ఎక్స్చేంజ్ మేళా

సిటీబ్యూరో, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : హర్ష టయోటా ఆధ్వర్యంలో యూజ్డ్ కార్ ఎక్స్చేంజ్ మేళా నిర్వహిస్తోంది. శనివారం ప్రత్యేక మేళ ప్రారంభించగా.. సోమవారం రాత్రి 7 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు కాలేజీ రోడ్డులో డీమార్ట్ సమీపంలో ఏర్పాటు చేయగా.. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. స్పాట్ బుకింగ్ చేసుకున్న వారికి గ్రాము గోల్డ్ కాయిన్, ఉచిత పొలుష్యన్ చెక్, వెహికిల్ హెల్త్, టెఫ్లాన్ కోటింగ్, ఇంటీరియర్ క్లీనింగ్ సేవలు అందిస్తున్నట్లుగా తెలిపారు. వివరాలకు 96527 79910, 96528 82522 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట : గుర్తుతెలియని వ్యక్తి వాటర్‌ట్యాంక్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో వాటర్‌ట్యాంక్ పైనుంచి గుర్తు తెలియని వ్యక్తి (45) కిందకు దూకాడు. స్థానికులు గమనించే సరికి తీవ్ర గాయాలతో చనిపోయి కనిపించాడు. గోధుమరంగు షర్ట్, చాక్లెట్ రంగు ప్యాంట్.. ఒంటిపై జంధ్యం వేసుకున్నాడు. షర్ట్‌పై లోగోతో ఏదో కంపెనీలో పనిచేయవచ్చని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.

## సిగరెట్ తాగొద్దన్నందుకు..

అల్లాపూర్ : సిగరెట్ తాగొద్దన్నందుకు వ్యక్తిపై దాడి చేసిన ఘటన అల్లాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వివేకానంద నగర్‌లో రంగయ్య గౌడ్ చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం 8 గంటలకు సయ్యద్ షాహిద్ షాప్ ఎదుట సిగరెట్ తాగుతూ ఉండగా.. ఇక్కడ తాగొద్దని చెప్పాడు. తర్వాత తమ్ముడు సయ్యద్ జాహిద్, ఇద్దరు మిత్రులతో వచ్చి యజమానిపై దాడికి పాల్పడ్డారు. చికెన్ షాప్ యజమానిపై పిగిగుద్దులు గుద్ది, రాడ్‌తో తలపై గాయపరిచారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.